94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624,
కె.ఆర్ : 92477 28864

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU




అమరావతి సంపుటి : 5 సంచిక : 3, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 4 - ఆదివారం 10 నవంబర్, 2019
Amaravati Volume : 5 Issue : 3, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 4- Sunday 10 November, 2019

వివరాలు2లో...

వరదలు తగ్గగానే.. భారీగా ఇసుక

వివరాలు3లో...

'మహిళా సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత'

వివరాలు3లో...

కొత్తగా 60 కార్పొరేషన్లు

వివరాలు4లో...

నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతున్న తెలుగు భాష...

## 'పవర్ గ్రిడ్'కు సీఎస్ఆర్ ఎక్స్‌లెన్స్ అవార్డు



**న్యూఢిల్లీ :** పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హాజరయ్యారు. సామాజిక బాధ్యత కింద రూ.100 కోట్లకుపైగా వెచ్చించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో సమీకృత నీటి నిర్వహణ వ్యవస్థల ఏర్పాటుకు చేసిన కృషికి గుర్తింపుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు ఈ అవార్డు దక్కింది. కోవింద్ చేతుల మీదుగా సంస్థ ఛైర్మన్, ఎండీ కందికుప్ప శ్రీకాంత్ అవార్డు అందుకున్నారు.

## మైనార్టీ సమస్యలను వివరిస్తున్న ఆయూబ్ ఖాన్



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ను ఆ పార్టీ మైనార్టీ విభాగం మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ అయూబ్ ఖాన్ అమరావతిలో కలిశారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సజ్జల ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముస్లింల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ ఆయనకు అయూబ్ ఖాన్ వినతి పత్రం అందజేశారు.


## మూడు కోతుల బొమ్మలతో..



**రాజధాని వార్తలు, మంగళగిరి :** నాగరికత ప్రపంచంలో ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్ వినియోగిస్తున్నారు. ప్రపంచాన్ని తమ చేతిలో బంతిలా చేసుకుని నెట్ ద్వారా సమస్త విశేషాలను చూస్తున్నారు. వాటిలో మంచిని చూడాలి, చెడును చూడకూడదు, వినకూడదు అనే సందేశాన్ని ఇస్తూ మూడు కోతుల బొమ్మతో లోగో చేసి గూగూల్ కాంటెస్ట్‌కు పంపించిన మంగళగిరి చెందిన కట్టెపోగు శైలజ

# ఆంధ్రా అభివృద్ధి

- **కేంద్ర ప్రభుత్వం నుంచి 42 శాతం నిధులు ఆంధ్రాకు (జీఎస్టీ ఆదాయం) ప్రతి సంవత్సరం రావలసి ఉంది**
- **త్వరలో రానున్న నూతన ఇండస్ట్రీ పాలసీతో ఆంధ్రాలో పరిశ్రమలకు మరిన్ని అవకాశాలు**
- **ఇప్పటికే రూ.3300 కోట్ల నిధులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన మూడు అంతర్జాతీయ సంస్థలు**



**రాజధాని వార్తలు, డెస్క్ :** ఆంధ్రా అభివృద్ధికి సమగ్ర పణాళికలు రచించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకెళ్తున్నారు. ఈ దశగా తాను రచించిన నవరత్నాలను ఆంధ్రా ప్రజల కొరకు ప్రకటించి ఎన్నికలలో అఖండ విజయం సాధించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంతో మొదలు, గత ఐదు నెలల్లో నవరత్న పథకాల అమలును పరుగులు పెట్టించారు.

అయితే గత టీడీపీ ప్రభుత్వ నిర్వాహకంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఖాజనా ఖాళీ చేసి అప్పుల భారం ప్రజలపై రుద్దారు. అంతేకాకుండా టీడీపీ మ్యానిఫెస్టోను అమలుపరచకుండా ప్రజలను అన్ని సేవలు అందించామని మీడియా ద్వారా పలుమార్లు నమ్మించే ప్రయత్నం చేశారు. టీడీపీ మ్యానిఫెస్టోలో చెప్పింది చేసి ఉంటే ప్రజల తీర్పు మరోలా ఉండేది.

ఇక నూతనంగా ఏర్పడిన వైయస్సార్‌సీపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన నవరత్న పథకాలను అమలు పరచడంలో క్షణాన్నైన వృద్ధా చేయట్లేదు. క్యాబినేట్ మంత్రులు, అధికారులు, సలహాదారులతో ప్రభుత్వ పథకాలను అత్యంత వేగంగా అమలుపరుస్తున్నారు. అయితే నవరత్నాల పథకాలకు నిధులు అవసరమైన విషయం విధితమే. ఆ దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

రాష్ట్రానికి రావలసిన నిధులను విడుదల చేయమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పలుమార్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా ను, మరికొందరు మంత్రులను కూడా కలిసి నిధులు రాబట్టటానికి ముమ్మర ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ అధికారుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అర్జీలను పంపించారు. కేంద్ర ప్రభుత్వం ఆసరాగా ఉంటానని చెప్తున్నప్పటికి ఆచరణలో పెట్టకపోతే మాత్రం వైయస్సార్‌సీపీ పార్టీ తన పథకాలను ఆంధ్రాలో అమలు చేయటం కష్టమని ప్రజలు భావిస్తున్నారు. ప్రతి ఏడాది రాష్ట్రానికి పన్నుల రూపంలో దాదాపు 42 శాతం నిధులు రావలసివుంది. **ఇది ఆంధ్రుల హక్కు.** కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా రావలసిన 42 శాతం నిధులను వచ్చే ఏడాది విడుదల చేస్తే తమవంతు బాధ్యత నిర్వహించినప్పటికీ ఆంధ్రా ప్రజలకు మేలుచేకూరుతుంది.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీ పాలసీని త్వరలో ప్రకటిస్తామన్నారు. త్వరగా విధివిధానాలను ప్రకటించాలని పారిశ్రామిక వర్గాలు కొరుతున్నాయి. దాంతో మదుపరులు, వ్యాపార సంస్థలు, అంకుర సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టటానికి ముందుకువచ్చే మంచి అవకాశం ఉంది. ఇప్పటికే ఆ దిశగా పెట్టుబడులు పెట్టేందుకు మూడు విదేశీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందించాయి. ఆ సంస్థల ద్వారా 22 వేల మంది కార్మికులకు ఉపాధి లభించే అవకాశంముందని ఏపీ పరిశ్రమ శాఖ తెలిపింది. వీటిలో ఒకటి ఎటిజి టైర్ల కంపెని వైజాగ్‌లో, రెండు వింగ్‌టెక్ సెల్ ఫోన్ల సంస్థ రేణిగుంటలో, మూడు పాద రక్షకళ కేంద్రం ఇంటెలిజెంట్ సేజ్ శ్రీకాళహస్తిలో నేలకొల్పొటానికి పరిశ్రమల శాఖ సూత్ర ప్రాయంగా ఆమోదించిందని తెలిసింది. **ఈ మూడు సంస్థలు కలిపి దాదాపు రూ 3300 కోట్ల పెట్టుబడులు పెట్టడం శుభ పరిణామం.** ఏపీ పరిశ్రమశాఖ పై మూడు సంస్థలకు ఇవ్వవలసినా రాయతీలను, భూమి మొదలగు మౌలిక సదుపాయాలను సత్వరమే త్వరగా కేటాయించాలి. దీంతో మరిన్ని పరిశ్రమలు ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశముంటుంది. ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. అంతేకాకుండా ఆంధ్రాలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి కేంద్రాలుగా గుర్తించి స్థానికులకు అనుకూలంగా ఉండే వివిధ పరిశ్రమలు వచ్చేటట్లు ప్రణాలికలు రచించి ఆ దిశగా పరిశ్రమల శాఖను పరుగులు పెట్టాల్సిన భాధ్యత పరిశ్రమ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి పై ఉందనే చెప్పుకోవాలి.

దీంతో రాష్ట్రానికి మరిన్ని నిధులు సమకూరుతాయి. నవరత్న పథకాలు అమలౌవుతాయి. ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అందుతాయి. **ఈ నేపథ్యంలో కొంత మంది ప్రజలకున్న అపోహాలు తొలగి వైయస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలే కాకుండా ఆదాయ వనరులను కూడా సమకూర్చుకొవడంలో ముందుంటుందని నమ్మకం కుదురుతుంది.** దాంతో రాష్ట్రం అభివృద్ధి పథకంలో నడుస్తుందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. జగన్‌మోహన్ రెడ్డి చెప్పిందే చెస్తారనే నమ్మకం ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలుస్తుంది.

## అందుబాటులో ఎమ్మెల్యే శ్రీదేవి ?



**రాజధాని వార్తలు తాడికొండ :** రాజధాని అమరావతి ప్రాంతంలోని తాడికొండ నియోజకవర్గాన్ని వైఎస్ ఆర్ పార్టీ గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గుంటూరు లోనే తన కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అయితే గుంటూరులోని ఆమె ఆఫీసు తాడికొండ నియోజకవర్గ సామాన్య ప్రజలకు దూరమే కాకుండా, తమ సమస్యలను వివరించే అవకాశం లేదంటున్నారు. ఒకవేళ గుంటూరులోని ఆమె కార్యాలయనికి వెళ్తె ఆమె అందుబాటులో ఉంటుందో లేదో తెలియట్లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఒకవేళ ఎమ్మెల్యే అపాయింట్ తీసుకుని వెళ్లినప్పటికి దాదాపు 2 లేక 3 గంటలు వేచి ఉండాల్సి వస్తోందని నియోజకవర్గ ప్రజలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే సమయపాలన పాటిస్తే సంతోషిస్తామంటున్నారు. ఇటీవల దాదాపు రాజధాని ప్రాంతం నుండి 100 కుపైగా రైతులు పార్టీలకతీతంగా ఎమ్మెల్యేను కలవడానికి వెళ్తే 3 గంటలకు పైగా వేచి ఉండాల్సి వచ్చిందంటున్నారు. ఉత్సాహంతో ఎమ్మెల్యేతో కలిసి తమ గోడు వినిపిద్దామన్న కొంతమంది పెద్దరైతులు ఎమ్మెల్యేను కలవకుండానే వెనుదిరిగారని స్థానిక నేతలు చెప్పారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే తుళ్ళూరు మండల ప్రాంతంలో ఒక ఆఫీసు పెట్టుకొని అందుబాటులో ఎప్పుడు ఉంటారో తరచూ ప్రకటిస్తే ఎక్కువమంది ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

## వినతులను పంపండి

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రములో ప్రస్తుతం అమలు అవుతున్న వివిధ ప్రణాళికలు, వాటి అమలు తీరులను అధ్యయనం చేసి, రాజధానితో సహా రాష్ట్ర అభివృద్ధిపై ఒక సమగ్ర వ్యూహము రూపొందించి ప్రభుత్వానికి అందజేయడాని కిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిపుణుల కమిటీ నియమించడం జరిగింది. ఈ నిపుణుల కమిటీ తమ నివేదిక రూపకల్పనలో ప్రజల నుండి వినతులను స్వీకరించుటకు ప్రతిపాదించడమై నది. ప్రజలు ఈ విషయంపై తమ యొక్క సూచనలను సలహాలను, విజ్ఞాపనలను ఈ మెయిల్ ద్వారా గాని లేదా పోస్టు ద్వారా ఈ క్రింద చిరునామా కి గాని తేది 12-11-19 లోగా పంపించవలసినదిగా కోరడమైనది. ఈమెయిల్:
expertcommittee2019@gmail.com
చిరునామా:
D.No. 56-15-53,
Vinayaka temple road,
Patamata, Vijayawada, 520010.

## అధికారంలోకి వస్తాం సురేశ్ ప్రభు



**రాజధాని వార్తలు, విశాఖ :** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధికారం చేపట్టే విధంగా బలోపేతం అవుతుందని ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి సురేశ్ ప్రభు అన్నారు ఎవరితోనూ పొత్తు పెట్టుకోవలసిన అవసరం లేని పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల ఎంతోమంది లబ్ధిపొందుతున్నారని పేదప్రజలను ఆరోగ్యపరంగా అదుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈపథకం కోసం కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అని పేరు పెట్టుకుందని ఆరోపించారు. తాను దత్తత తీసుకున్న విశాఖలోని పాంద్రంకి గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని సురేశ్‌ప్రభు చేప్పారు. ఈసమావేశంలో మాజీ ఎంపీలు హరిబాబు, పురుంధరేశ్వరి, ఎమ్మెల్సీ మాధవ్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతినిధిగా జుల్ఫి

**రాజధాని వార్తలు,అమరావతి :** తూర్పు, మధ్య తూర్పు దేశాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జుల్ఫిరౌడ్జీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. మధ్య తూర్పు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, బ్యూరోకాట్లతో మంచి సంబంధాలు కలిగి ఉన్న జుల్ఫీ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.


రాజధాని వార్తలు పత్రికను ఆన్‌లైన్‌లో...
www.rajadhanivartalu.com
youtube/rajadhanivartalu
twitter/rajadhani
9440662699

## సోషల్ మీడియా









A journalist asked this Syrian girl to smile for a click... She smiled with all the pain in her eyes.
This picture is a symbol of a disgraceful and shameful world we are living in!!




## రాజధాని వార్తలు కలం

# జి.ఓ.ఆర్.టి 2430

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి నెంబర్ 2430ను విడుదల చేసింది. ఈ జి.ఓ ప్రకారం కొన్ని ప్రచురణ కర్తలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా సంస్థలు ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ప్రతిష్టను దిగదార్చలని, కొంత మంది అధికారులపై తప్పుడు వార్తలు రాస్తున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దినిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించాలని జి.ఓ నెంబర్ 2430 ప్రకారం కేసులు పెట్టే అధికారం సమాచార, పౌర సంబంధాల కమీషనర్‌కు కల్పించింది. అయితే ప్రభుత్వంలోని వివిధ శాఖల కార్యదర్శులకు కూడా ఈ అధికారాన్ని ఇచ్చింది. దీంతో వారు కూడా ఎవరైనా తప్పుడు వార్తలు రాసినా, అసత్య ప్రచారాలు చేసినా వారిపై న్యాయపరమైన చర్యలను తీసుకునే అధికారం కల్పించింది. దీనిపై వివిధ పత్రికా యాజమ్యానులు, టివి సంస్థలు పై జి.ఓను ఉపసంహరించుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. వివిధ జర్నలిస్ట్ సంఘాలు కూడా ఈ జి.ఓ సరైనది కాదని, జర్నలిస్ట్‌ల కలానికి సంకెళు ్ళవేయటమని, వివిధ వార్తా పత్రికలు, టివి యాజమ్యానాల రిపోర్టర్లను భయభ్రాంతులకు గురిచేయడంమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ జి.ఓను రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, ర్యాలీలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే తాము దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ సంఘాలతో కలసి ఉద్యమం చేపడతామని తెలిపారు. మరో విషయమేమంటే ప్రెస్ ఆఫ్ ఇండియా కూడా పై జి.ఓపై వివరణ ఇవ్వమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఇక ప్రతిపక్ష పార్టీలు కూడా ఏకమై ఆందోళన చేపడుతున్నాయి. అయితే గతంలో ఇదే జి.ఓ 938ను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేశారు. కాని ఎక్కువగా కాని అమలుపరిచిన సందర్భాలు లేవు. పై జి.ఓ రిలిజ్ చేసిన తరువాత పలువురు ప్రభుత్వ సలహాదారులు ఈ జి.ఓ కొత్తదేమికాదని, నిరాధార వార్తలు వ్రాయకుండ నిజమైన వార్తలను మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లటానికి ఉద్దేశించిందని తెలిపారు. ఏదిఏమైనా నిజమైన వార్తలు, ఆధారాలతో కూడిన వార్తలు ప్రజల్లోకి తీసుకెళ్లే జర్నలిస్ట్‌లు, టివి ఛానెళ్లు భయపడాల్సిన పనిలేదు. అయితే ఏ వార్త నిజమో, నిజనిర్ధారణ ఎలా చేస్తారో ప్రభుత్వం మార్గదర్శకాలు తెలియజేస్తే బావుంటుంది. ఒక వార్తపై ఏ శాఖాధిపతి అయిన స్పందించేటప్పుడు ఎలాంటి మార్గదర్శకాలు ఆయనకు ఉంటాయో జర్నలిస్ట్‌లందరికి, పత్రిక యాజమాన్యానికి, టివి సంస్థలకు తెలియవలసి ఉంది. ప్రభుత్వంపై విమర్శలు, ప్రజా సంక్షేమ పథకాలపై సద్విమర్శలు నిస్సంకోచంగా చేయవచ్చు, ప్రభుత్వానికి నికార్సైన సూచనలు, అభివృద్ధిపై ప్రజాభిప్రాయాలు తెలియజేయవచ్చునని రాజధాని వార్తలు పత్రిక నమ్ముతుంది. ప్రచార మాధ్యమాలు వార్తలు వ్రాసేటప్పుడు స్వీయనియంత్రణ పాటించి ఆధారాలతో కూడిన నిజమైన వార్తలను మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**వినదగునెవ్వరు చెప్పిన**
**వినినంతనె వేగపడక వివరింపదగున్**
**కనికల్ల నిజము తెలిసిన**
**మనుజుడేపో నీతిపరుడు మహిలో సుమతీ!**

# వరదలు తగ్గగానే.. భారీగా ఇసుక

- ఇసుక వారోత్సవం పేరుతో వచ్చే వారం నుంచి ఇసుక మీదే పని చేద్దాం
- 'స్పందన'పై వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వైఎస్ జగన్
- 267 రీచ్‌లుంటే వరద వల్ల 60 చోట్లకు మించి ఇసుక తీయలేకపోతున్నాం
- ఇసుక కొరత గురించి ఎవరూ మాట్లాడకుండా అందుబాటులోకి తెద్దాం
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాలకు ఇసుక వెళ్లకూడదు.. నిఘా పెంచండి
- డీజీపీ స్వయంగా పర్యవేక్షించాలి
- గతంలో ఇసుక దోచేసిన వారే ఇప్పుడు మాట్లాడటం విడ్డూరం
- టీడీపీ దుష్ప్రచారాన్ని ఖండించండి.. మన పారదర్శక పనులను వివరించండి

**రాజధాని వార్తలు, అమరావతి :** వరదల కారణంగా 90 రోజులుగా ఇసుకను ఆశించినంత రీతిలో తీయలేకపోతున్నామని, వచ్చే వారమంతా దాని మీదే పని చేసి కొరత లేకుండా చేద్దామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వచ్చే వారానికి వరదలు తగ్గుతాయని భావిస్తున్నామని, ఆ తర్వాత 'ఇసుక వారోత్సవం' చేపట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. గతంలో ఇసుకను దోచేసిన వారే ఇప్పుడు దుష్ప్రచారం చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. 'స్పందన' కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్ మంగళవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో ఇసుక లభ్యత, సరఫరాపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఇసుక వెళ్లకూడదని, ఒక్క ఇసుక లారీ కూడా రాష్ట్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల వద్ద గట్టి పహరా ఉంచాలని, డీజీపీ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గతంలో కుడి, ఎడమ తేడా లేకుండా రాబందుల మాదిరిగా ఇసుకను దోచేసిన వారు, ఇష్టానుసారం అవినీతికి పాల్పడిన వారు మనపై రాళ్లు వేస్తున్నారన్నారు. గతంలో వారు వ్యవస్థను తీవ్ర అవినీతిమయం చేస్తే, ఇప్పుడు దాన్ని మనం పూర్తిగా మరమ్మతు చేస్తున్నామని చెప్పారు. 'ఎక్కడైనా అక్రమం జరిగితే అడ్డుకోండని కలెక్టర్, ఎస్పీలకు ఎప్పుడో చెప్పాను. ఆ గ్రీన్ కార్డు వారికి ఉంది. అందుకే ఇవాళ ఇసుక తవ్వకాలలో అవినీతిని దూరంగా పెట్టగలిగాం అని గర్వంగా చెప్పగలుతున్నా' అని సీఎం అన్నారు.

**వాగులు, వంకల్లో 70 రీచ్‌లు గుర్తింపు**

వరదలు తగ్గేలోగా వాగులు, వంకల్లో ఇసుక తీసేందుకు 70 రీచ్‌లను గుర్తించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో ఎవరైనా చలానా కట్టి, 20 కిలోమీటర్ల వరకు ట్రాక్టర్ ద్వారా తరలించుకోవచ్చన్నారు. పనులు కావాల్సిన వారు గ్రామ సచివాలయం ద్వారా ఇసుక రీచ్‌ల్లో పనులు చేసుకోవచ్చని, దీన్ని కలెక్టర్లు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వరద తగ్గగానే ఆ రీచ్‌లలో ఎవరు పనులు అడిగినా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రభుత్వమే ఇసుకను తవ్వుతుంది కాబట్టి.. పేదలకు మరింతగా పనులు దొరికి మంచి జరుగుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేస్తూ మరో పక్క ప్రతిపక్షం కావాలనే దుష్ప్రచారం చేస్తోందనే విషయాన్నీ వివరించాలని



సీఎం సూచించారు. భవన నిర్మాణ కార్మికులకు గ్రామ సచివాలయాల ద్వారా ఇసుక తవ్వకాల్లో పనులు కల్పించాలని ఆదేశించారు.

**ముందుకొచ్చిన వారికి సరఫరా బాధ్యతలు**

కిలోమీటర్‌కు రూ.4.90 చొప్పున రవాణా చార్జి నిర్ణయించామని, ఎవరైతే ముందుకు వస్తారో వారికి ఇసుక సరఫరా కూడా అప్పగిస్తామని చెప్పామని సీఎం గుర్తుచేశారు. ఇంకా ఎవరైనా ముందుకు వస్తే దరఖాస్తు తీసుకుని వారికి ఆ పని అప్పగించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇంత పారదర్శకంగా మనం చేస్తున్న వాటన్నింటి గురించి ప్రజలకు చెప్పాలని సీఎం సూచించారు. 267 రీచ్‌లు ఉంటే వరదల కారణంగా సుమారు 60 చోట్ల మించి ఇసుకను తీయలేకపోతున్నామన్నారు. రెండు రోజుల్లో నవంబర్ నెల వస్తోందని, కచ్చితంగా వరదలు తగ్గుతాయని.. ఆ వెంటనే కావాల్సినంతగా ఇసుకను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇంతకు ముందు అవినీతి, మాఫియాలతో ఇసుకను తరలించేవారని, ఇప్పుడు ప్రభుత్వమే తవ్వకాలు చేపట్టింది కాబట్టి, అన్ని చోట్లా యంత్రాలు కాకుండా మాన్యువల్‌గా ఆ పని చేస్తున్నందున భవన నిర్మాణ కార్మికులకు మరింతగా పనులు లభిస్తాయని చెప్పారు. దీంతో పనులు దొరకలేదన్న సమస్య తలెత్తదని స్పష్టం చేశారు.

# 'వైఎస్ జగన్ మాటిస్తే.. మళ్లీ గుర్తు చేయాల్సిన పనిలేదు'

- తాడేపల్లిలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశం
- పాల్గొన్న హోంమంత్రి సుచరిత, బొత్స, సజ్జల రామకృష్ణారెడ్డి

**రాజధాని వార్తలు, అమరావతి :** చంద్రబాబు హయాంలో అగ్రిగోల్డ్ సమస్య సృష్టించి జనాన్ని మోసం చేశారని, కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులను ఆదుకున్నారని అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర హోంమంత్రి మేకతోటి సుచరిత, మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.

సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. 7 రాష్ట్రాల్లో అగ్రిగోల్డ్ సంస్థ 6500 కోట్లు వసూళ్లు చేసింది. అగ్రిగోల్డ్ సంస్థలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. బాధితులను ఆదుకోవాలని చంద్రబాబుకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదు. ఆయన మనిషి కాదు మరమనిషి. బాధితుల కష్టాలు విన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. 'నేను ఉన్నాను నేను విన్నాను' అంటూ హామీ ఇచ్చారు. తొలి కేబినెట్ భేటీలోనే బాధితులను ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు. కులం మతం చూడకుండా బాధితులకు సీఎం న్యాయం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.1150 కోట్లు కేటాయించారు. అగ్రిగోల్డ్ ఆస్తులపై విచారణ జరుగుతుంది'అన్నారు.

మంత్రి బొత్స మాట్లాడుతూ.. రూ.1150 కోట్లు మంజూరు చేసి సీఎ జగన్‌మోహన్‌రెడ్డి




ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం అంటూ ఢిల్లీ వచ్చి చంద్రబాబు అగ్రిగోల్డ్ ఆస్తులను కాజేయలని చూశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి, బాధితులకు స్వయంగా చెక్కులు ఇవ్వాలని కోరుతాం'అన్నారు. కోట్ల రూపాయల విలువైన అగ్రిగోల్డ్ ఆస్తులు మీద టీడీపీ నాయకుల కన్ను పడిందని సజ్జల రామక ృష్ణారెడ్డి అన్నారు. వందల మంది చనిపోయినా.. లక్షల మంది బాధపడుతున్నా చంద్రబాబు పట్టించుకోలేదని విమర్శించారు. శవాలు మీద చిల్లర దండుకోవాలని టీడీపీ నాయకులు ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాట ఇచ్చి తప్పడం అలవాటు లేదని అన్నారు. వైఎస్ జగన్ మాట ఇస్తే మళ్లీ పని చేయండని గుర్తు చేయాల్సిన అవసరం లేదని సజ్జల పేర్కొన్నారు. ఇక ఈ సమావేశంలో మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే విడదల రజని, రాష్ట్ర అధికారప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి, పార్టీ అగ్రిగోల్డ్ బాధిత బాసట కమిటీ కో ఆర్డినేటర్ లేళ్ల అప్పిరెడ్డితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని, బాధితులెవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని వారు పిలుపునిచ్చారు.

## సీఎం జగన్ కీలక ఆదేశాలు

**రాజధాని వార్తలు, తాడేపల్లి :** ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వర చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన (ప్రజా పరిష్కార వేదిక) కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈక్రమంలో రాష్ట్ర వైద్య రంగంలో సంస్కరణలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీచేశారు.

వైద్య రంగంలో సంస్కరణల అమలుకు కమిటీని నియమిస్తున్నట్టు సీఎం జగన్ చెప్పారు. కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యంను నియమిస్తున్నట్టు ఆదేశాలు జారీ చేశారు. కో ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావును నియమించారు. వివిధ విభాగాలకు చెందిన 10 మందిని సభ్యులుగా నియమిస్తున్నట్టు సీఎం వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్రంలోని బోధనాస్పత్రులు, జిల్లా ఆస్పత్రులను స్వయం ప్రతిపత్తి సంస్థలుగా మార్చేందుకు సీఎం ఒక కమిటీని



నియమించారు. వైద్యవిద్య డైరెక్టర్, ఏపీవీవీపీ కమిషనర్, మాజీ వీసీ ఐవీ రావు, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం ఎండీ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈమేరకు వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇక రాష్ట్ర విద్యారంగంలో సంస్కరణలపై ఏర్పాటైన కమిటీతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో తాము గుర్తించిన అంశాలపై కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.బాలకృష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈసందర్భంగా.. అమ్మఒడి, నాడు-నేడు కార్యక్రమాలపై సంస్కరణల కమిటీ ప్రశంసలు కురిపించింది.

# ఆ జీవో రద్దు చేసే వరకు పోరాటం : చంద్రబాబు

**రాజధాని వార్తలు, అమరావతి :** ఏపీలో వివాదాస్పద 2430 జీవోపై సర్వత్రా నిరసనలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు జర్నలిస్టు సంఘాల పిలుపు ఇచ్చాయి. ఇవాళ జర్నలిస్టు సంఘాల నిరసనలకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మద్దతు పలికింది. అవినీతిపై వార్తలు రాస్తే.. సంబంధిత శాఖ అధికారులు జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం జీవోలో ఉన్నదని, దీనిపై ప్రజల్లో వ్యతిరేకత రావడం ఖాయమని టీడీడీ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆ జీవో రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నిజాల గొంతుక నొక్కే సంస్కృతిని సహించబోమంటూ జర్నలిస్టు సంఘాలు కదం తొక్కుతున్నాయి. పాత్రికేయులపై దాడులు! చానళ్ల ప్రసారాలపై నిషేధాలు! ఏకంగా ఇప్పుడు కేసుల హెచ్చరికలు! ఇలా మీడియాకు అడుగడుగునా పడుతున్న సంకెళ్లకు వ్యతిరేకంగా రోడ్డెక్కుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కథనాలు ప్రచురిస్తే కేసులు నమోదు చేసేందుకు వీలుగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 2430ను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్రమంతా జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. ఈ జీవోను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా



నిరసనలకు పిలుపునిచ్చాయి. నిరసనల్లో భాగంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేసి, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఐజేయూ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐవీ సుబ్బారావు, చందు జనార్ధన్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. జర్నలిస్టులతో పాటు ప్రజాస్వామిక వాదులూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జీవోను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## 'పవన్‌ను టీడీపీ అధ్యక్షుడిని చేయాలి'




**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసేది లాంగ్ మార్చ్ కాదని.. అది రాంగ్ మార్చ్ అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం విశాఖలో ఆయన మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ట్రాప్‌లో ఉన్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ పూర్తిగా చంద్రబాబు కంట్రోల్‌లోకి వెళ్లిపోయాడని అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్‌లు కలిసి తెరవెనుక రాజకీయాలు చేశారని.. ఇప్పుడు బహిరంగంగా కలిసి రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు తనయుడు లోకేశ్ రాజకీయాలకు పనికిరాడని.. పవన్‌కు కేడర్ లేదని విమర్శించారు. అందువల్ల పవన్‌ను టీడీపీ అధ్యక్షుడిని చేయాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. టీడీపీ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యే మహిళా ఎమ్మార్వో వనజాక్షిపై దాడి చేస్తే స్పందించని పవన్.. ఇప్పుడు రోడ్డెక్కడం ఎందుకని సూటిగా ప్రశ్నించారు.

## పులివెందులలో ప్రభుత్వ వైద్య కళాశాల



**రాజధాని వార్తలు, అమరావతి :** వైఎస్సార్ జిల్లా పులివెందులలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. దీనికి డిసెంబర్‌లో శంకుస్థాపన చేయాలని చెప్పారు. పులివెందుల శిల్పారామానికి సుమారు రూ.10 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కూడా సూచించారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి ఏజెన్సీ (పాడా)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వేముల మండలం నల్లచెరువుపల్లిలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పులివెందుల నియోజకవర్గంలో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పులివెందుల ఏరియా ఆసుపత్రికి, వేంపల్లి సీహెచ్‌సీకి రూ.30 కోట్లతో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. పాడా పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కూడా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## టీటీడీ నకిలీ ఉద్యోగాల ముఠా ఆరెస్ట్



**రాజధాని వార్తలు, తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. టీటీడీలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నలుగురు సభ్యుల బృందం నిరుద్యోగుల నుంచి భారీ ఎత్తున డబ్బు వసూలు చేసింది. సుమారు 100 మంది నుంచి లక్ష రూపాయలు తీసుకున్న ముఠా సభ్యులు బిచాణా ఎత్తేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన తిరుపతి ఈస్ట్ పోలీసులు నిందితులను పట్టుకుని కటకటల్లోకి నెట్టారు.

# సర్కారు కాలేజీలు సూపర్

- 151 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 73.66 శాతం ఉత్తీర్ణత
- 1,153 ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో 30 శాతమే ఉత్తీర్ణత
- 40 శాతం మంది ప్రైవేట్ కాలేజీ విద్యార్థులు తుది పరీక్షకు గైర్హాజరు
- ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో 87 శాతం ఉత్తీర్ణత
- 'ప్రైవేట్'లో అది 57 శాతమే ప్రమాణాలు పాటించని 500 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు..
- 200 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు మూసేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా సంస్కరణల కమిటీ నివేదిక

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల కన్నా ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలే మంచి పనితీరు కనబరుస్తున్నాయి. ఉత్తీర్ణత శాతం విషయంలో ప్రభుత్వ కాలేజీల్లోని విద్యార్థులే మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తేలింది. విద్యా రంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీ.. ఉన్నత విద్యలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని కాలేజీల పనితీరును అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. నివేదికలో కమిటీ పేర్కొన్న ముఖ్యాంశాలివీ..

- ప్రభుత్వ రంగంలోని డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండగా ప్రైవేట్ సంస్థల్లో బాగా తక్కువగా ఉంది.
- ప్రైవేట్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు సన్నగిల్లిపోగా.. మౌలిక వసతులు కూడా సక్రమంగా లేవు.
- 71% ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు (817) అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయి.
- అలాగే.. 40 శాతం ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో (464) 25 శాతం కన్నా తక్కువగా అడ్మిషన్లు జరుగుతున్నాయి.
- 58 శాతం ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో (185)నూ 50% కన్నా తక్కువగానే అడ్మిషన్లు జరుగుతున్నాయి.

దీంతో రాష్ట్రంలో మొత్తం 1,153 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలుండగా అందులో 500 కాలేజీలను మూసివేయాలని కమిటీ తేల్చింది. అలాగే, మొత్తం 287 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలుండగా అందులో 200 కాలేజీలను మూసేయవచ్చునని కమిటీ సూచించింది.

**ఉత్తీర్ణతలో 'ప్రైవేట్' అథమం**

రాష్ట్రంలో 1,153 ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఉత్తీర్ణత కేవలం 30 శాతమే ఉందని, అంతేకాక.. ఈ కాలేజీల్లో 40% మంది తుది పరీక్షకు గైర్హాజరవుతున్నారని కమిటీ గుర్తించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని కొన్ని కాలేజీలను కూడా సంస్కరించాల్సి ఉందని




అభిప్రాయపడింది. అలాగే, 25 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతో పాటు 40 ఎయిడెడ్ కాలేజీల్లో 25% కన్నా తక్కువగా అడ్మిషన్లు ఉంటున్నాయని తెలిపింది. మరోవైపు.. గత సర్కారు 13 ప్రభుత్వ కాలేజీలను మంజూరుచేసి చేతులు దులుపుకుందని, వాటికి సిబ్బందిని మంజూరు చేయలేదని కమిటీ పేర్కొంది.

## విశాఖ : జనసేన సభలో అపశ్రుతి

**రాజధాని వార్తలు, విశాఖపట్నం:** జనసేన పార్టీ ఆదివారం విశాఖపట్నంలో నిర్వహించిన బహిరంగ సభలో అపశృతి దొర్లింది. సభ వేదిక వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా సభలో గందరగోళం చెలరేగింది. వేదిక వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లకు విద్యుద్ ప్రవహించడంతో ఇద్దరు వ్యక్తులకు విద్యుత్ షాక్‌తో గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన నిర్వాహకులు వెంటనే జనరేటర్‌ను నిలిపివేసి.. విద్యుత్ సప్లైను ఆపేశారు. గాయపడిన వ్యక్తులను అంబులెన్స్‌లో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఇక, ఇసుక అంశంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖపట్నంలో తలపెట్టిన లాంగ్‌మార్చ్ కొంత ఆలస్యంగా మొదలైంది.

## 'పవన్ కల్యాణ్ చర్యతో ప్రజలు నవ్వుకుంటున్నారు'



**రాజధాని వార్తలు, అమరావతి :** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శలు గుప్పించారు. పవన్ 'లాంగ్ మార్చ్'తో ప్రజలు నవ్వుకుంటున్నారని ట్విటర్ వేదికగా ఎద్దేవా చేశారు. 'లాంగ్ మార్చ్ పేరుతో 1934 లో చైనా కమ్యూనిస్ట్ ప్రజా విమోచన సైన్యం మావో నాయకత్వంలో 10 వేల కిలోమీటర్లు నడిచి అధికారం సాధించింది. రెండున్నర కిలోమీటర్లు నడిచే పవన్ కల్యాణ్ ఇసుక ఆందోళనను లాంగ్ మార్చ్ అంటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు' అని అన్నారు.

# అమర జవాన్ల కోసం 'స్టాండ్ ఫర్ ద నేషన్'



**రాజధాని వార్తలు, విజయవాడ :** ఆసరా సంస్థ ఆధ్వర్యంలో 'స్టాండ్ ఫర్ ద నేషన్' బ్రోచర్ ఆవిష్కరణ విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. విజయవాడ వినియోగదారుల (కన్స్యూమర్) ఫోరమ్ జడ్జి మాధవరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పుల్వామా దాడిలో అమరులైన 40 మంది సైనికులకోసం ఆసరా సంస్థ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాబోయే ఫిబ్రవరి 14న మధ్యాహ్నం 3 గంటల15 నిమిషాలకు అమరులైన జవాన్ల కోసం నివాళిగా స్టాండ్ ఫర్ ద నేషన్ పేరుతో వినూత్న కార్యక్రమం చేపట్టనుందని పేర్కొన్నారు. దేశంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఆసరా ద్వారా ఢిల్లీ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వినియోగదారులకు అందించిన సేవలు మరువలేనివని మాధవరావు ప్రశంసిం చారు. చట్టం గురించి తెలియని వారి కోసం.. ఆసరా సంస్థ సభ్యులు పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

## వీసీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**రాజధాని వార్తలు, అమరావతి :** ద్రవిడ(కుప్పం), శ్రీకృష్ణదేవరాయ (అనంతపురం) విశ్వవిద్యా లయాల వైస్‌చాన్సలర్ పోస్టుల భర్తీకి ఉన్నత విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిర్దేశిత అర్హతలు కలిగిన అభ్యర్థులు 15రోజుల్లోగా తమ బయోడేటాలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (తాడేపల్లి)కి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపుకోవాలని సూచించింది.

## మహిళలకు అవగాహన పెరగాలి : డీజీపీ గౌతమ్ సవాంగ్



**రాజధాని వార్తలు, విజయవాడ :** సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు పోలీసుల సహకారం ఉంటుందని డీజీపీ గౌతమ్ సవాంగ్ వెల్లడించారు. మంగళవారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కోసం సిద్దార్ధ కళాశాల నుంచి నిర్వహించిన 3ని వాక్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. జీవనశైలిలో మార్పుల కారణంగా ఎక్కువమంది మహిళలు రొమ్ముక్యాన్సర్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఆహార విషయాల్లో జాగ్రత్తలు పాటిస్తూ, పౌష్టికాహారం? తీసుకొని రోగనిరోధక శక్తి పెంచుకోవాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్‌పై మరిన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులను కోరారు.

## 'పార్టీలకు అతీతంగా క్రీడలకు ప్రాధాన్యత'



మంత్రి ధర్మాన కృష్ణదాస్

**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన విశాఖపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీ స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది జనవరి 9 నుంచి 12 వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 50 సంవత్సరాల వేడుకలను విశాఖ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో ఎవరికీ లేని గౌరవం క్రీడాకారులకు ఉంటుందన్నారు. పార్టీలకతీతంగా క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడలకు సహకారం అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విశాఖలో స్పోర్ట్స్ హబ్ నిర్వహణ పూర్తిస్థాయిలో కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పురుషులతో సమానంగా మహిళా క్రీడాకారులకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తామని మంత్రి కృష్ణదాస్ వెల్లడించారు.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టర్లు కావలెను, సంప్రదించండి
ఫోన్ : 9440662699, 7680994755

# 'మహిళా సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత'



**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** విశాఖ తగరపువలస జూట్ మిల్స్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు రుణ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, జీవీఎంసీ కమిషనర్ జి. స ృజన తదితరులు హాజరయ్యారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాల పోరాటం తర్వాత వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన అయిదు నెలల కాలంలోనే మేనిఫెస్టోలోని 80శాతం హామీలను నెరవేర్చామని వెల్లడించారు.

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే అన్ని వర్గాలకు మేలు చేసే 20 బిల్లులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దేశంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 50శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతలకు అండగా నిలబడుతున్నామని తలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగంపై ఇతర రాష్ట్రాలతో సఖ్యతగా మెలుగుతూనే పరిష్కార మార్గాలకు ప్రత్యేక ప్రణాళిక నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఆదాయ వనరులిచ్చే మద్యాన్ని ఏ రాష్ట్రం వదులుకోదు, కానీ మా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం రాష్ట్రాన్ని సంపూర్ణ మద్య నిషేదం రాష్ట్రంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నట్టు స్పష్టం చేశారు. దీనిలో భాగంగానే తొలిదశలో బెల్టు షాపుల నియంత్రణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ అయిదేళ్ల పాలనలో పేదలకు 25 లక్షల ఇళ్లను ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు.

విశాఖను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఎంపీ విజయసాయిరెడ్డి నిరంతరం కష్టపడుతున్నారని ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును సహించలేకే టీడీపీ నేతలు బురద జల్లుతున్నారని విమర్శించారు. లోకేష్ రాజకీయ జీవితం ముగిసిపోయందన్న ఉక్రోశంలో చంద్రబాబు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అమర్‌నాథ్ దుయ్యబట్టారు. నవరత్నాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. విశాఖ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు ప్రయత్నం కొనసాగిస్తామని వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ తెలిపారు.

**సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

విశాఖపట్నంలోని మధురవాడలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల ఇంగ్లీషు మీడియం స్కూల్ లో రాష్ట్ర స్దాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సిఎం పాముల పుష్పశ్రీ వాణి సైన్స్ ఎగ్జిబిషన్‌ను లాంచనంగా ప్రారంభించారు . కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ జర్నలిస్ట్, మూడు దశాబ్దాలపైగా విశాలాంధ్ర పత్రికలో సంపాదకునిగా బాధ్యతలు వహించి, తాను నమ్మిన విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన రారాజు కామ్రేడ్ చక్రవర్తుల రాఘవచారి ఇటీవల పరమపదించారు. ఆయన చూపిన మార్గం ఎంతో మంది జర్నలిస్టులకు మార్గదర్శకం



షేక్ బాజీ ఆకస్మిక మరణానికి చింతిస్తున్నాం. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాం - రాయపూడి బాజీ మిత్రులు, బంధువులు, షేక్ బడేమియా తదితరులు.

## ఇసుక కొరతపై విజయవాడలో ధర్నా: కన్నా



**రాజధాని వార్తలు, తిరుపతి :** జగన్ ప్రభుత్వ తీరు వల్లే రాష్ట్రంలో ఇసుక కొరత ఏర్పడిందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇసుక సమస్యపై మొదట ఉద్యమం చేపట్టింది బీజేపీయేనని అన్నారు. ఇసుక కొరతపై రేపు విజయవాడలో ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ అయినా మరొకరైనా.. ప్రజాసమస్యలపై నిరసనలు చేపడితే సంఘీభావం తెలుపుతామ న్నారు. ప్రభుత్వం భవన కార్మికులకు రూ. 10వేల భృతి ఇవ్వాలని కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

## పవన్ సంచలన వ్యాఖ్యలు

**రాజధాని వార్తలు, విశాఖ :** మంత్రి కన్నబాబుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇసుక కొరతపై లాంగ్ మార్చ్‌లో పాల్గొన్న ఆయన నాగబాబు తీసుకొస్తే కన్నబాబు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అలాంటి కన్నబాబు కూడా తనను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. వాళ్ల బతుకులు తమకు తెలియవా? అని పవన్ వ్యాఖ్యానించారు. తాను ఓడిపోయానని బాధపడటం లేదన్నారు. తమపై ప్రేమ, అభిమానం, మద్దతు చూస్తే జనం కోసం నిలబడాలన్న కసి, పట్టుదల పెరుగుతున్నాయని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు లేకపోతే జీవిత రథచక్రాలు ఆగిపోతాయన్నారు. కార్మికులను కాపాడుకోలేకపోతే జీవితాలు ఆగుతాయని పేర్కొన్నారు. వైసీపీ నేతల ప్రచారాలను జనాలు నమ్మి తనను ఓడిపోయేలా చేశారని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఇసుకను వైసీపీ నేతలు చులకన చేసి మాట్లాడుతున్నారని పవన్ వ్యాఖ్యానించారు.

## పీసీసీ అధ్యక్ష రేసులో నలుగురు

**రాజధాని వార్తలు, అమరావతి :** పీసీసీ అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం దృష్టి సారించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఊమెన్ చాందీ రెండు రోజులు విజయవాడలో పలువురు నాయకులతో చర్చించి ఢిల్లీ వెళ్లారు. గిడుగు రుద్రరాజు, సాకే శైలజానాథ్ మధ్య ఎక్కువగా పోటీ నెల కొన్నట్లు సమాచారం. తమ పేర్లు పరిశీలించాలని చింతా మోహన్ సుంకర పద్మశ్రీ కోరినట్లు తెలిసింది.

## టీటీడీ ఏఈవోగా ధర్మారెడ్డి



**రాజధాని వార్తలు, అమరావతి :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రత్యేక అధికారిగా ఉన్న ఏవీ ధర్మారెడ్డి హోదాను అదనపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా (ఏఈవో) ప్రభుత్వం మార్పుచేసింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'మత్తు' వదులుతోంది

- గతేడాదితో పోల్చితే తగ్గిన మద్యం అమ్మకాలు

**రాజధాని వార్తలు, అమరావతి :** మద్య నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ అక్టోబరు నెలలో గణనీయంగా మద్యం విక్రయాలు, వినియోగం తగ్గుముఖం పట్టాయి. అంతేకాక ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహిస్తుండటంతో నిర్ణీత సమయానికే వాటిని మూసివేస్తున్నారు. పర్మిట్ రూమ్‌లను రద్దు చేయడంతో గతానికి భిన్నంగా పరిస్థితులు మారిపోయాయి. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ అందించిన తాజా వివరాలు ప్రకారం..

2018 అక్టోబరులో 32,28,366 కేసులు లిక్కర్‌ను విక్రయించగా, 2019 అక్టోబరులో మాత్రం 23,60,089 కేసులు మాత్రమే అమ్మారు. గతేడాది అక్టోబరు నెలతో పోల్చుకుంటే ఈ ఏడాది అక్టోబరు నెలలో మద్యం విక్రయాలు 27 శాతం తగ్గాయి. అదే బీరు అమ్మకాలు చూసుకుంటే 2018 అక్టోబరులో 23,86,397 కేసులు అమ్ముడు కాగా, ఈ ఏడాది



అక్టోబరులో 10,40,539 కేసులు మాత్రమే విక్రయించారు. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే 56.4 శాతం తక్కువగా బీర్లు అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది కొత్త ప్రభుత్వం వచిన తర్వాత రాష్టంలో ఉన్న మద్యం దుకాణాల సంఖ్యను 4380 నుంచి 3500కు తగ్గించడమే కాకుండా, మద్యం అమ్మకాలను ప్రభుత్వమే చేపట్టడంతో విక్రయాలు బాగా తగ్గాయి. మద్యం అమ్మకాలను ఉదయం 11 గంటలనుంచి రాత్రి 8 గంటల వరకూ పరిమితం చేయడం అమ్మకాలు తగ్గడానికి మరో కారణం.

**బెల్టుషాపులు కనుమరుగు..**

మరోవైపు గ్రామాల్లో కూడా బెల్టుషాపులు కనుమరుగయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పుగా తీసుకొచ్చిన గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామాల్లో నిరంతరం నిఘా పెంచుతున్నారు. బెల్టుషాపుల ద్వారా అక్రమ మద్యం విక్రయాలకు అవకాశం ఉన్న ప్రదేశాలపై నిఘాను పటిష్టం చేశారు. మద్యం అమ్మకాలు గ్రామాల్లో జరగనీయవద్దంటూ పోలీసులు నేరుగా ఆయా గ్రామంలోని పెద్దలకు ఫోన్లు చేసి మరీ చెప్తున్నారు.

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మరో వైపు మహిళల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. మద్య నియంత్రణ, నిషేధం దిశగా వేస్తున్న అడుగుల్లో వారు కూడా భాగస్వామ్యులు అవుతున్నారు. గ్రామ సచివాలయాల ఏర్పాటులో భాగంగా మహిళా పోలీసులను నియమించడం ద్వారా మద్య నియంత్రణ, నిషేధం దిశగా తీసుకుంటున్న చర్యల అమలుపై ప్రభుత్వం తన సంకల్పాన్ని గట్టిగా చాటింది.


# ఏసీ బస్సులతో ఆర్టీసీ ఖుషీ

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో ఎయిర్ కండిషన్డ్ (ఏసీ) బస్సులకు డిమాండ్ అధికమవుతోంది. మునుపటికంటే ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతుండడంతో ఆర్టీసీ కృష్ణా రీజియన్ ఖుషీ అవుతోంది. ప్రయాణికుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ విజయవాడ రీజియన్‌లో దూర ప్రాంతాలకు మరిన్ని ఏసీ బస్సు సర్వీసులను పెంచడానికి సన్నాహాలు చేస్తోంది.

**కృష్ణా రీజియన్‌లో 90 ఏసీ బస్సులు..**

ఆర్టీసీ కృష్ణా రీజియన్‌లో 1429 బస్సులు ఉన్నాయి. వీటిలో 277 అద్దె బస్సులు. రీజియన్ నుంచి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోని వివిధ పట్టణాలు, నగరాలకు (దూరప్రాంతాలకు) 180 వరకు బస్సులు వెళ్తున్నాయి. వీటిలో 90 ఏసీ బస్సులు ఉన్నాయి. ఇటీవల కొత్తగా ఇంద్ర, నైట్‌రైడర్ వంటి సర్వీసులను ప్రారంభించారు. వీటిని విజయవాడ నుంచి విశాఖపట్నం, ఒంగోలు (ఇంద్ర), మచిలీపట్నం నుంచి హైదరాబాద్‌కు నైట్‌రైడర్–స్లీపర్/సీటర్, విశాఖపట్నం, చీరాల, భీమవరంకు ఇంద్ర బస్సులను నడుపుతున్నారు. ఈ ఏసీ సర్వీసులకు ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) బాగుంటోంది. వాస్తవానికి ఆర్టీసీలో ఓఆర్ 65 శాతానికి మించితే దానిని లాభదాయక సర్వీసుగా పరిగణిస్తారు. కానీ సగటున ఈ రీజియన్‌లో ఏసీ సర్వీసుల ఓఆర్ 70 వరకు ఉండడంతో కొత్త ఏసీ సర్వీసుల పెంపుపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఈ రీజియన్‌లో అదనంగా మరో 20 ఏసీ బస్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు.

**కొత్తగా సింగ్‌నగర్ నుంచి..**




త్వరలో విజయవాడ శివారు సింగ్‌నగర్ నుంచి పైపుల రోడ్డు మీదుగా హైదరాబాద్‌కు ఏసీ బస్సు సర్వీసు ప్రారంభిస్తున్నారు. మరోవైపు ఆర్టీసీ విజయవాడ నగరంలో వేకువజాము సర్వీసులనూ కొత్తగా ప్రవేశపెట్టింది.

**విద్యుత్ బస్సులన్నీ ఏసీవే..**

మరోవైపు త్వరలో ఈ రీజియన్‌కు రెండు దశల్లో 280 విద్యుత్ బస్సులు రానున్నాయి. వచ్చే ఈ విద్యుత్ బస్సులు కూడా ఏసీవే. ఇలా కృష్ణా రీజియన్‌లో ఏసీ బస్సు ల సంఖ్య రానున్న రోజుల్లో దాదాపు 390కి చేరువయ్యే అవకాశం ఉంది.

**వేకువజాము నుంచి..**

ఆర్టీసీ కృష్ణా రీజియన్ కొత్తగా విజయవాడ నగరంలో వేకువజాము సర్వీసులను కూడా ప్రారంభించింది. కొన్ని రైళ్లు విజయవాడ స్టేషన్‌కు రాకుండా ఈ పరిధిలోని రాయనపాడులో ఆగుతున్నాయి. దీన్ని ద ృష్టిలో ఉంచుకుని అక్కడ దిగే ప్రయాణికుల కోసం ప్రతి రోజూ తెల్లవారుజామున 3.30 గంటల నుంచి సిటీ బస్ పోర్టుకు బస్సు సర్వీసులను నడుపుతున్నారు.


**ఏసీ బస్సులకు డిమాండ్..**

కృష్ణా రీజియన్‌లో ఆర్టీసీ ఏసీ బస్సులకు ప్రయాణికుల నుంచి ఆదరణ పెరుగుతోంది. వారి డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఏసీ బస్సుల పెంపు ఆవశ్యకత ఏర్పడింది. కొత్తగా ప్రవేశపెట్టబోయే ఏసీ సర్వీసులను దూర ప్రాంతాలకు నడుపుతాం.

# చదువుకున్న ప్రతి నిరుద్యోగికి ఉపాధి - శిల్పా చక్రపాణి

- శైల నియోజకవర్గాన్ని ఉద్యోగుల ఖిల్లాగా మారుస్తాం
- మెగా జాబ్‌మేళాలో ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి
- అందివచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి ఎంపీ పోచా

**రాజధాని వార్తలు, ఆత్మకూరు :** చదువుకున్న ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని వైఎస్ఆర్‌సీపీ నంద్యాల పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. శిల్పాతో పాటు నంద్యాల ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైల నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానన్నారు. ఆత్మకూరులో అత్యధికంగా పేద కుటుంబాలు ఉన్నాయని.. వీరికి ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. త్వరలో ఈ ప్రాంతాన్ని ఉద్యోగుల ఖిల్లాగా మారుస్తానని చెప్పారు. అందులో భాగంగానే 1500 మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు 23 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు



చెప్పారు.

డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న వారికి స్థానికంగా ఉచిత కోచింగ్ ఇప్పిస్తానని చెప్పారు. నందికొట్కూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైల నియోజకవర్గ అభివృద్ధి శిల్పాతోనే సాధ్యమన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామ,వార్డు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అంతకుమునుపు వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పాకార్తీక్ రెడ్డి, శిల్పా భువనేశ్వరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసులు, తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీఓ కృష్ణమోహన్, సీఐ కళావెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అంజాద్‌అలీ, చిట్యాల వెంకటరెడ్డి, శరభారెడ్డి, సులేమాన్, సుల్తాన్, ఫరుక్, సురేష్, దినకర్, నాగేశ్వరరెడ్డి, డిగ్రీకళాశాల కరస్పాండెంట్ గోపిశెట్టి వసుంధర, వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ సభ్యులు స్వామి, ముర్తుజా, రెహమాన్, కలిములా పాల్గొన్నారు.



**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

అందివచ్చిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. పని ఏదైనా ఇష్టపడి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉంటారని..ప్రయోజకులై వాటిని తీర్చాలన్నారు.

**జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయం**

జిల్లాలో మారుమూల నియోజకవర్గం శ్రీశైలమని ఆలాంటి ప్రాంతంలో ఎమ్మెల్యే శిల్పా మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శ్రీశైలాన్ని మోడల్ నియోజకవర్గంగా చేస్తామని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడం గొప్ప విషయమన్నారు.

# కొత్తగా 60 కార్పొరేషన్లు

- బీసీలకు 57.. ఈబీసీలకు 3
- ఇప్పటికే ఉన్న కార్పొరేషన్లు 30

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కొత్తగా 60 కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇందులో బీసీలకు 57, ఈబీసీలకు 3 కార్పొ రేషన్లు ఉన్నాయి. బీసీల్లో ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ ప్లాన్ 'ఏ' కింద 16, ప్లాన్ 'బీ' కింద మరో 41 కార్పొరేషన్ల ఏర్పా టుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఇవికాకుండా కమ్మ, రెడ్డి, క్షత్రియులకు ప్రత్యేకంగా ఒక్కొక్క కార్పొరేషన్ ప్రతిపాదించారు.

ఈ నెల 1న ముఖ్యమంత్రితో బీసీ సంక్షేమ శాఖ సమీక్ష జరగాల్సి ఉండగా.. అనివార్య కారణాల వాయిదా పడింది. త్వరలో జరగబోయే సమీక్షలో కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుకు ఆమోదం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. బీసీ–ఏ గ్రూపులో ఆదిమ తెగలు, విముక్తి జాతులు, సంచార, సెమీ సంచార జాతుల వారు, బీసీ–బీ గ్రూపులో వృత్తిపరమైన పనులు చేసుకునే, బీసీ–సీ గ్రూపులో క్రైస్తవ మతంలోకి మారిన వారు, బీసీ–డీ గ్రూపులో ఇతర బీసీ కులాల వారు, బీసీ–ఈ గ్రూపులో ముస్లింలలో వెనుకబడిన కులాలున్నాయి. కాగా.. ప్రస్తుతం రాష్ట్రంలో 30 కార్పొరేషన్లు ఉండగా.. ఇందులో ఈబీసీలకు (కాపు, ఈబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ) కార్పొరేషన్లు ఉన్నాయి. దేవదాయ శాఖ పరిధిలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ మినహా యించి మిగిలిన ఈబీసీల కార్పొరేషన్లు బీసీ సంక్షేమ శాఖ పరిధిలోకే వస్తాయి.

# సంత్‌గిరి ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** సంత్‌గిరి ఆయుర్వేద ఆరోగ్య సెంటర్‌ను పర్యాటక, క్రీడా శాఖామంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. స్థానిక ప్లాజా బేగంపేట హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. మరిన్నిసంత్‌గిరి ఆరోగ్యకేంద్రాలను టి.ఎస్.టి.డి.సి.లో, వరంగల్ లోని హోటల్ హరిత కాకతీయలో,గోల్కొండ లోని హోటల్ తారావతి లో ప్రారంభిచిం చనున్నారని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. మొట్టమొదటి సంత్‌గిరి ఆరోగ్యమందులను టి.ఎస్.టి.డి.సి. మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా అమ్మకాన్ని ప్రారంభించారని ఈకార్యక్రమానికి యంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారని సంత్‌గిరి నిర్వావాకులు స్వామి ప్రానవాసుధన్ జనతమస్వి తెలిపారు.

# రవీంద్ర త్రివిక్రమ్‌కు అరుదైన గౌరవం



**రాజధాని వార్తలు, విజయవాడ :** కల్చరల్ ప్రముఖ రచయిత, కాలమిస్ట్, న్యాయవాది కాటూరు రవీంద్ర త్రివిక్రమ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన ఆకాశవాణికి రాసిన 'దూర తీరాలు' నాటకం 2019 సంవత్సరం జాతీయ నాటకంగా ఎంపికైంది. దేశంలోని అన్ని భాషల్లోనూ ఏకకాలంలో ఈ జాతీయ నాటకం ప్రసారం కావటం విశేషం. తెలుగు నాటకానికి దశాబ్ద కాలం తరువాత ఈ గౌరవం లభించింది.


**రాజధాని వార్తలు దినపత్రికలో**

పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వటైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

**76809 94755**

rajadhanivartalu1@gmail.com




ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర చిన్న, మధ్య తరహా దిన పత్రికల సంఘం రజతోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ పాలసీ) డా. కె.రామచంద్రమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ ఎఫైర్స్) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి లను సత్కరించిన సంఘ పాలన వర్గం ( గౌరవ అధ్యక్షులు రంగసాయి, ఆధ్యక్షులు తిలక్)

# నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతున్న తెలుగు భాష...

## ఇంకా బ్రిటిష్ పాలన లోనే ఉన్నామా ??

**రాజధాని వార్తలు, డెస్క్ :** మద్రాసు తో కలసి ఉన్నప్పటి ఆంధ్ర రాష్ట్రం మొదలు నేటి నవ్యాంధ్ర ప్రదేశ్ వరకు మన తెలుగు భాష నిర్లక్ష్యానికీ నిరాదరణకు కు గురవుతూనే ఉంది. ఈ మేరకు భాష పై శ్రద్ధ చూపే వారే కరువయ్యారు. అధికారంలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ ప్రజలను వివిధ పథకాలతో ఆకట్టుకోవాలన్న తపనే కనబడుతుంది గానీ "దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీ కృష్ణదేవరాయల చేత ప్రశంసించబడిన తెలుగు భాష నేడు క్రమంగా తెర మరుగవుతోంది.

అసలే ఇంగ్లీషు మీడియం మోజు ప్రభంజనం లా ఉన్న నేటి రోజుల్లో ఆ చదువులు అనివార్యం అయిన నేపథ్యంలో తెలుగు ను కనీసం ఇంటర్‌మీడియట్ లో సెకండ్ లాంగ్వేజ్ గా చేయటానికి ఇంకా పూర్తి స్థాయిలో రంగసిద్ధం కాలేదు.

## కె.జీ టు పీజీ...

ఎల్ కె జీ లో జాయిన్ అయిన నాట నుంచి ఆరంభమయ్యే ఇంగ్లీషు మాధ్యమం పీజీ వరకు ఆ తర్వాత కూడా కొనసాగుతుంది. ఇది తప్పని అనడం లేదు. ఇదే సమయంలో మన మాతృభాష పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని భావించాలి. పాఠశాలల్లో ఇంట్లో ఖచ్చితంగా తెలుగు మాట్లాడే వాతావరణం లేకుంటే మరో



దశాబ్ద కాలంలో **తెలుగు మృతభాష** గా మారడం ఖాయమని భాషాభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "మా అబ్బాయి కి తెలుగు రాదండీ " అని చెప్పడం ఫ్యాషన్‌గా మారింది. అది అవమానంగా భావించాల్సింది పోయి గర్వపడే స్థితికి రావడం మన దౌర్భాగ్యం.

## ప్రభుత్వ కార్యకలాపాలలో...

ఇక ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు కు స్థానమే లేదు. అన్ని ఫైళ్లు దాదాపు గా ఇంగ్లీషు లోనే నడుస్తాయి. ప్రస్తుతం మన కార్యాలయాల లో పూర్తిగా ఇంగ్లీషు నాలెడ్జ్ ఉన్న వారు కరువయ్యారు. పై అధికారుల నుండి ఏదైనా ఓ జీవో గానీ ఫైల్ గానీ వస్తే దాన్ని కరెక్ట్ గా తెలుగు లో అర్థం చేసుకునే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితి అతిశయోక్తి అనిపించినా చాలాచోట్ల జరుగుతున్న సంగతి విదితమే. ఈ కారణంగా చాలా మునిసిపాలిటీ లలో మంజూరైన నిధులు వెనక్కి తిరిగి వెళ్లిపోయాయన్నది వాస్తవం. వచ్చీ రాని ఇంగ్లీషు వల్ల పాలనా పరంగా కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ తెలుగు లో ఉంటే ఈ పరిస్థితులు ఏర్పడవు. ఒకవేళ ఇంగ్లీషు బాగా వచ్చిన అధికారి వస్తే ఆయనకు తెలుగు సమస్యగా మారుతుంది. అందుకే ఇంగ్లీషు, తెలుగు భాషల్లో తెలుగు యువత ప్రావీణ్యత సంపాదించాల్సిన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇలా జరగాలంటే తల్లిదండ్రులపై కూడా బాధ్యత ఉంది.

**తెలుగు భాషలో జీవో లు జారీ చేయడంతో పాటు కార్యకలాపాలన్నీ తెలుగులో నిర్వహించాలి. ఇలా జరగని నాడు అధికార భాషా సంఘాలు ఎందుకు?**

తెలుగు సినిమా పేరులన్నీ ఇంగ్లీషులో పెడుతున్నట్లుగా మన పాలనా యంత్రాంగం అంతా ఇంగ్లీషు లో నడవడం సమంజసమా? నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతున్న తెలుగు భాష...

**ప్రతి రాజకీయ పార్టీ,స్వచ్ఛంద సంస్థ ఆలోచించాలి.**

– కె.ఆర్



తెలుగు భాషకు, సాహిత్యానికి విశిష్ట సేవలు అందించిన విశ్రాంత ఆచార్యులు షేక్ మస్తాన్ గారిని సన్మానించిన అబాబీల్ సాహిత్య వేదిక



**సరిలేరు నీకెవ్వరు** షూటింగ్ లో విజయశాంతి ఏదో చెబుతుంటే, మహేశ్‌బాబు నవ్వుతున్న దృశ్యం. ఇదే పిక్ లో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కూడా కనిపిస్తూ ఉన్నారు.



ఐదేళ్ళతరువాత రాష్ట్రవ్యాప్తంగా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలకి, ఏపి నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ వెంకట్ మేడపాటి శుభాకాంక్షలు తెలిపారు.




నెల్లూరులో ఏపీఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు

## STAY SAFE

### SPEED KILLS - IS IT WORTH THE RISK ?

| SPEED | TIME TO GO 25 KM's | TIME SAVED | RISK OF DEATH |
|---|---|---|---|
| 80 km/h | 12 Min | - | x |
| 88 km/h | 10:54 Min | 1:6 Min | 1.5 x |
| 96 km/h | 10 Min | 2 Min | 2 x |
| 105 km/h | 9:14 Min | 2:46 Min | 3.0 x |
| 112 km/h | 8:34 Min | 3.26 Min | 4.0 x |
| 120 km/h | 8 Min | 4 Min | 6.0 x |
| 128 km/h | 7:30 Min | 4:30 Min | 8 x |
| 136 km/h | 7:20 Min | 4:57 Min | 12 x |

# క్యాంపస్ కబుర్లు



**రాజధాని వార్తలు, అమరావతి : ఎస్ఆర్ఎం యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థులు స్థానిక గ్రామాలైన శాఖమూరు, తుళ్ళూరు, నేలపాడు, పెద్దపరిమి, కూరగల్లు, నీరుకొండ, నిరమర్లులలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ వీసీ. బారుఛా, రిజిస్ట్రార్ గుణశేఖరన్, తదితరులు పాల్గొన్నారు.**

**ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనిటీ డే**


## రాజధాని క్లాసిఫైడ్స్

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిట బుల్ ట్రస్ట్
నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్ : 7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లీనిక్
డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హాస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
2 బెడ్ రూం అపార్‌మెంట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్ ఉంది.
ఫోన్ :9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఈ ప్రకటనల లావాదేవిలతో వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
– మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699




**రాజధాని వార్తలు, గుంటూరు :** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరుపున హోంమంత్రి మేకతోటి సుచరిత, జిల్లా కలెక్టర్ శ్యామ్యూల్ ఆనంద్ కుమార్, ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు,ముస్తఫా,విడదల రజని గార్ల చేతుల మీదుగా గుంటూరు విజ్ఞాన మందిరంలో కవి కరీముల్లాను సన్మానించారు.



రాజధాని వార్తలు, అమరావతి : మద్యపాన వ్యతిరేక నియంత్రణా కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వి.లక్ష్మణరెడ్డి ని అభినందిస్తున్న శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ అమరావతి కరస్పాండెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరి, జాషువా కల్చరల్ సెంటర్ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ

# 5న వీఐటీ(ఏపీ) లో బ్లాకులు ప్రారంభం

**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** ప్రముఖ విశ్వవిద్యాలయం వీఐటీ(ఏపీ)లో ఈనెల 5న రెండు అకడమిక్ బ్లాకులను ప్రారంభించ నున్నారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఏపీజే అబ్దుల్ కలాం బ్లాకు, రవీంద్రనాథ్ ఠాగూర్ బ్లాకును ప్రారంభించే దుకు రాష్ట్ర హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత హాజరుకా నున్నారని విశ్వవిద్యా లయం రిజిస్ట్రార్ సీఎల్‌వీ శివకుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు.

# జనసేన అధినేత ఫైర్

**రాజధాని వార్తలు, విశాఖ :** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా మండిపడ్డారు. దేశానికి సేవ చేసిన మహానుభావులనే రాజ్యసభకు పంపుతుంటారని కానీ, సూట్ కేస్ కంపెనీలు పెట్టే విజయసాయి రెడ్డి రాజ్యసభకు వెళ్లి కూర్చున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో జరిగిన 'జనసేన లాంగ్‌మార్చ్' లో మాట్లాడుతూ... సూట్‌కేస్ కంపెనీలు పెట్టే విజయసాయి రెడ్డికి కూడా సమాధానం చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. అంబేద్కర్, కాన్షీరామ్ లాంటి మహామహులే ఓడిపోయారని, వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నానని, ఓడిపోవచ్చేమో కానీ, తన చిత్తశుద్ధిలో నిబద్ధత ఉందని స్పష్టం చేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com